


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం| 12 జూలై 2025

పేజీలు 8


# కుక్కల దాడిలో చిన్నారి మృతి



మృతి చెందిన చిన్నారి మధుప్రియ

**బనగానపల్లె రూరల్ ,మేజర్ న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని కైపగ్రామంలో హృదయ విదారక సంఘటన చోటు చేసుకుంది. నాలుగు సంవత్సరాల మధుప్రియ అనే చిన్నారి ఆరు బయట ఆడుకుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేయడంతో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. తల్లిదండ్రులు

మిగతా 2లో



సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ నరసింహులు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పై విద్యార్థుల పోరు

- నిరసనలతో అట్టుడికిన కలెక్టరేట్
- గేట్లు చొచ్చుకొని వెళ్లి నిరసన తెలిపిన విద్యార్థి సంఘాల నాయకులు
- నిరసనకారులను ఈడ్చుకెళ్లిన పోలీసులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమం అట్టుడికింది. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఒక్కసారిగా కలెక్టరేట్ వద్ద ఉన్న ప్రధాన గేటును ఎక్కి చొచ్చుకొని వెళ్లి కలెక్టర్ చాంబర్ సమీపంలో నిరసన చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు, పోలీసులకు సుమారు అరగంటకుపైగా తోపులాట జరిగింది. ఈ సందర్భంగా త్రీటౌన్ సిఐ శేషయ్య విద్యార్థి సంఘాల నాయకులకు ఎంతసేపు నచ్చచెప్పినా ఆందోళనలు విరమించుకోకపోవడంతో చేసేదేమీ లేక పోలీసులు వారిని బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీస్ జీపును ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2లో



నిరసనకారులను అడ్డుకుంటున్న పోలీసులు



గేట్లు ఎక్కి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

స్వర్ణాంధ్రా పీ4 ఫౌండేషన్ ద్వారా

## పేద కుటుంబాలకు ఆసరా



2లో

రైతు కౌలుట్లయ్యతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

## వైసీపీ కుట్రలను తిప్పికొడదాం




సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

- ఎన్డీఏ ప్రభుత్వం 20 ఏళ్ల పాటు ఉంటేనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ
- 1999లో సీఎంగా చంద్రబాబు రాకపోయుంటే హైదరాబాద్ ఈ స్థాయిలో ఉండేదా?
- ఏపీకి ఏడాదిలోనే 9.50 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి
- సొంత అమ్మకి, చెల్లికి న్యాయం చేయని జగన్.. ఐదు కోట్ల ప్రజలకు ఏం చేస్తారు..!
- 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని భ్రమలో ఉన్నారు
- ఎమ్మెల్యే బీవీ ధ్యాసంతా ఎమ్మిగనూరు అభివృద్ధి గురించే
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి

2లో

పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ

## సమిష్టిగా కృషి చేయాలి

నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికల పై దృష్టి సారించండి

రాష్ట్ర న్యాయ ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై నిర్వహించినసమావేశంలో మంత్రి ఫరూక్‌తో పాటు కలెక్టర్ రాజకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విజన్ సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు.

మిగతా 2లో

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా

## కూటమి ప్రభుత్వ పాలన

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి బి.సి

**అవుకుమేజర్,న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చెర్లోపల్లి గ్రామంలో పర్యటించారు. తొలుత 40లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ

మిగతా 2లో

## జిల్లా ఇంటర్ బోర్డు అధికారిగా లాలప్ప



కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ కెవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఉన్న లాలప్పను జిల్లా ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీఓను విడుదల చేసింది. ఈ సందర్భంగా లాలప్ప మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా కృషి చేస్తామన్నారు.

## పీ-4 సర్వే మార్గ దర్శకాల పై సమావేశం



వెలుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌వోలకు తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడీవో మధుసూదనరెడ్డిలు పీ-4 సర్వేకు సంబంధించి మార్గ దర్శకాలపై సమీక్షా సమావేశాన్ని పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. బంగారు కుటుంబాలు, మండలంలోని పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి పాటుపడటానికి చర్యలు తీసుకోవడానికి సమావేశాన్ని నిర్వహించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



వెలుగోడు, మేజర్‌న్యూస్ : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 111, 113, 107 బూత్‌లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కలీలుల్లాఖాన్, బూత్ కన్వీనర్లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని అర్హులైన వారికి పథకాలను అందేలా చూస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, సూర్యనారాయణ, ముర్తుజా, షమన్, మస్తాన్, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 7వ సీనియర్ బేస్‌బాల్ క్రీడలకు గురురాజా క్రీడాకారులు ఎంపిక



రాష్ట్రస్థాయి బేస్‌బాల్‌కు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న షేక్షావలిరెడ్డి

నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ : రాష్ట్ర స్థాయి 7వ సీనియర్ బేస్‌బాల్ క్రీడలకు గురురాజా స్కూల్ క్రీడాకారులు ఎంపికైనట్లు గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి శుక్రవారం తెలిపారు. నంద్యాల జిల్లా స్థాయి గురురాజా స్కూల్ విద్యార్థులు ఇటీవలే రామకృష్ణా పీజీ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ క్రీడాకారులు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు సత్యసాయి జిల్లా కదిరిలో 7వ రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి 7వ సీనియర్ బేస్‌బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా మెమోంటోలు అంద జేసి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారుల విజయ సాధనకు కృషి చేసి పీఈటీ పుల్లయ్యను, ఎంపికైన విద్యార్థులను గురురాజా విద్యాసంస్థలడైరెక్టర్ షేక్షావలిరెడ్డి,పాఠశాలసిబ్బంది అభినందించారు.

# కెసీ కెనాల్‌కు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**– నంద్యాల జిల్లా కలెక్టర్‌కు రైతుల విజ్ఞప్తి**

**– రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు**

నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ : ప్రకృతి అనుకూలించి వర్షాలు పడటంతో కేసీ కెనాల్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైఎన్ రెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డిలు జిల్లా కలెక్టర్ రాజకుమారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో సమితి నాయకుల బృందం కెసికెనాల్‌కు నీటిని విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడటంతో కేసికెనాల్ కింద లక్షలాది ఎకరాలలో మినుము, సోయాబీన్, మొక్కజొన్న, తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేయడం



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జరిగిందని అన్నారు. సాగు చేసిన పంటలు పూత, పిందె దశలకు చేరిందని, వాతావరణ పరిస్థితులు, బుతుపవనాలు దోబూచులాడుతుండటంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, దీని ద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఎండిపోతున్న పంటలను కాపాడటానికి కేసికెనాల్‌కు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. రైతులు వేసి పంటలను కాపాడాలంటూ జలవనరుల శాఖ అధికారులకు15 రోజుల క్రితం విజ్ఞప్తి చేశామని, అలాగే కేసీ కెనాల్ కార్యనిర్వాహక అధికారికి విజ్ఞప్తి చేశామని, ఇంత వరకు స్పందన లేదని అన్నారు. రైతు నాయకులు, రైతులు చెప్పిన విషయాలను సావధానంగా విన్న కలెక్టర్ స్పందిస్తూ రేపు (శనివారం) సాగునీటి సలహా మండలి సమావేశం (ఐఏబీ) నిర్వహిస్తున్నామని, రైతులు చెప్పిన విషయాలను పరిగణలోనికి తీసుకొని సమావేశంలో చర్చించి కేసీకెనాల్‌కు నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని రైతు నాయకులు తెలిపారు. సమితి నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్‌రావు, చౌడేశ్వరరెడ్డి, బావం వెంకటరామిరెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో యువతనే కీలకం- డైరెక్టర్ హేమంత్‌రెడ్డి

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : దేశ అభివృద్ధిలో యువత కీలకమని రామకృష్ణా డిగ్రీ కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి అన్నారు. జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారత దేశమని అన్నారు. అలాగే యువత కూడా ఎక్కువగా ఉండేది మన దేశమేనని అన్నారు. కానీ అభివృద్ధిలో దేశం వెనుకబడి ఉందని అన్నారు. యువత ఎక్కువగా సోషల్ మీడియాకు ప్రభావితం కావడమే ఇందుకు కారణమని అన్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, సోషల్ మీడియాలలో ఎక్కువ సమయం గడుపుతున్నారని అన్నారు. చైనా లాంటి దేశాలలో సోషల్ మీడియా యాప్‌లను బ్లాక్ చేశారని అన్నారు. ప్రపంచం 800 బిలియన్ జనాభా ఉంటే మన దేశంలో 1.45 బిలియన్ జనాభా ఉందని అన్నారు. ఏఐ టెక్నాలజీ రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ, రాను రాను మనుషుల కంటే తెలివైనదిగా ఏఐ మారుతుందని అన్నారు. కాబట్టి యువత కాలానుగుణంగా ఆర్థిక వనరులను పెంపొందించుకుంటూ దేశానికి ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరావు, లక్ష్మీదుర్గా, రత్న,




మాట్లాడుతున్న డైరెక్టర్ హేమంత్‌రెడ్డి

విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబాలు సంతోషంగా ఉండాలన్నదే సిఎం ధ్యేయం

దేవనకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి కుటుంబాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలతో సంతోషంగా ఉండాలన్నదే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ వీరభద్ర గౌడ అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మఒడి ఇచ్చేవారని కానీ మేము ఇంట్లో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరుతో డబ్బును జమ జేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలనే ధ్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ విన్నపాలను నేరుగా



మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడిగింజల రంగన్న, సుభాన్, నీలకంఠం గౌడ్, ఆకుల వీరేశ్, మల్లికార్జున, భాస్కర్, పురుషోత్తం గౌడ్, రుద్ర, సిద్ధు, సుధాకర్, మహేశ్, నాగేశ్వరావు, మస్తాన్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# మా టిసి మాకు ఇచ్చేయండి మేడమ్

**– వసతులు లేక భయపడుతున్నాం**

**– హెచ్‌ఎం ముందు**

**కన్నీటిపర్యాంతమైన విద్యార్థినీలు**

కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ : కర్నూలు నగరంలోని బిసి హాస్టల్ నందు భోజన సదుపాయాలతో పాటు హాస్టల్ పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్నామని అలాంటి పరిస్థితుల్లో మేము ఉండలేకపోతున్నామని మా టిసిని వెంటనే మాకు ఇచ్చేయాలని బి క్యాంపులోని ప్రభుత్వ



హెచ్‌ఎంకు సమస్యలు చెప్పుకుంటున్న విద్యార్థినీలు

బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు పాఠశాల హెచ్ఎంగా ఉన్న కర్నూలు మండల విద్యాశాఖ అధికారిణి-1 సునీత ముందే తమ బాధను చెప్పుకుని కన్నీటి పర్యాంతమయ్యారు. తాము సి బెళగల్ మండలం పల్దొడ్డి గ్రామం నుండి ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నామని అయితే తమకు కనీస సౌకర్యాలను కల్పించాలని గత కొన్ని రోజులుగా హాస్టల్ వార్డెన్‌కు పరిష్కరించాలని విన్నవించినా ఆమె పెడచెవిన పెట్టడంతో శుక్రవారం 9వ తరగతి విద్యార్థిని ఇందుతో పాటు 6వ తరగతి చదువుతున్న మరో ఇద్దరు విద్యార్థినీలు ఫిర్యాదు చేశారు. జిల్లా నడిబొడ్డున ఉన్న బిసి హాస్టల్‌లో దుస్థితి ఇలా ఉంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి హాస్టళ్ళ పర్యవేక్షణ ఎలా ఉంటుందోనని ప్రజలు ముక్కుమీద వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థినీలతో పాటు హాస్టళ్ళ అభివృద్ధికి పాటు పడాలని విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష

**– జిల్లా వైద్య అధికారి శాంతికళ**

కర్నూలు, మేజర్‌న్యూస్ : కర్నూలు జిల్లాలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష కార్యక్రమాన్ని జిల్లా అధికారి తన చాంబర్‌లో నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ శాంతికళ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల హెల్త్ క్లినిక్‌లను సందర్శించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సమీక్షించి తగు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఎంట హెల్త్ యాప్, ఎంఎల్ హెచ్‌పి యాప్, ఏఎన్ఎం హెల్త్ యాప్‌లలో వారు పొందుపరిచిన ఆరోగ్య సేవల వివరాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చి సహాయక పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు తమ పరిధిలోని వైద్యులు ఆరోగ్య సిబ్బంది ఫేషియల్ రికగ్నేషన్ సిస్టం ద్వారా ప్రతిఒక్కరు హాజరు వేసేటట్లు చూడాలన్నారు. వైద్యాధికారులు వారి పరిధిలోని హాస్టళ్లను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు తగిన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అసంక్రమిత వ్యాధులపై సర్వే ఎన్‌సిడి 3.0త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెఫరల్ కేసులను అవసరమగు చికిత్సలు అందేటట్లు చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఐఓ డిటి డా. భాస్కర్, డిపిఎంఓ డా. ఉమ, డిఐఓ డా. నాగ ప్రసాద్ బాబు, సంచార చికిత్స నోడల్ ఆఫీసర్ డా. రఘు, డిపిఓ డిబిసిఎస్ డా. సంధ్య, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, ఎస్ఓ హేమసుందరం, డిఈఎంఓ శ్రీనివాసులు శెట్టి, డిపిఓ విజయరాజు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శాంతికళ

సూర్య www.suryaa.com



# చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతాం

- డోర్ టు డోర్ చెత్త సేకరణ వంద శాతం నిర్వహిస్తాం
- చెత్త సేకరణకు 91ఎలక్ట్రిక్ వాహనాలు
- స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ పట్టాభిరామ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టి చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన గార్గేయపురం, జొహరాపురం ప్రాంతాల్లో డంప్‌యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమీషనర్ పి విశ్వనాథ్‌తో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలును చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతామని ఆ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్త సేకరణ కోసం 91ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్లకు పిలిచామని రెండుమూడురోజుల్లో నగరానికి వస్తాయన్నారు. జొహరాపురం, గార్గేయపురం డంప్‌యార్డులలో లెగసీ, సాలీడ్ వేస్టేజ్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. జొహరాపురం డంప్ యార్డులో చెత్త నుండి 15మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్స్‌పోర్టు సిస్టం (జిటిఎస్) త్వరలో తీసుకురాబోతున్నామని అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దాని కోసం రెండు వాహనాలు మంజూరు చేస్తున్నామని తద్వారా చెత్త సేకరణ వాహనాల ప్రయాణం తగ్గించవచ్చని తెలిపారు. నగరంలో నుండి ప్రతిరోజు 200నుండి 220టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని కర్నూలుతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిల్వ లేకుండ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50మార్కెటింగ్ సంస్థల ద్వారా పంపిణీ చేస్తామన్నారు. కర్నూలు నగరం స్వచ్ఛ సర్వేక్షణలో మంచి ర్యాంకు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ప్రజా ఆరోగ్యాధికారి డా. విశ్వేశ్వరరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది

## - రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మైసిటీ-మైరోల్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటు చేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - రైతులు తప్పకుండా పంటల బీమా చేయాలి


జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రైతులు తమ పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో క్రాప్ ఇన్సూరెన్స్‌పై అగ్రికల్చర్, హార్టికల్చర్, బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రైతులు వివిధ రకాల పంటలు పండిస్తుంటారని రైతులు వేసే ప్రతి పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించాలన్నారు. పంటల బీమా చేయించడం వల్ల తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వాతావరణం అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తారన్నారు. కావున రైతులు ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయంలో ప్రియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కౌలు రైతులతో సహా పంట వేసిన ప్రతి రైతు పంటల బీమాలో చేరడానికి అర్హులన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్, 2025 సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో రైతులు ఏయే పంటలు సాగు చేశారో ఆ పంటన్నింటికి క్రాప్ ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తోందని ప్రతి తల్లికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఈ పథకం ద్వారా ఎటువంటి చిన్న సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఏడి నాగరాజు, ఎల్‌డిఎం రవీంద్రకుమార్, అగ్రికల్చర్ ఏవోలు, ఉద్యానవన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లే రస్తాను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే


రస్తాను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేమడూరు గ్రామం నుండి నాగలాపురం గ్రామానికి వెళ్లే పొలాల రస్తాను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రస్తా సమస్యను మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడు తూ తమ ప్రభుత్వంలో ఈ రస్తా వేస్తున్న సమయంలో కొంతమంది టిడిపి నా యకులు అడ్డుకోవడం వల్ల నేడు ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావున ఏ రైతు ఇబ్బంది పడకుండ త్వరలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌తో మాట్లాడి సమస్యను పరిష్క రిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేమడూరు గ్రామ వైసిపి నాయకులు నారాయణరెడ్డి, రామానాయుడు, బస్తిపాడు రమణారెడ్డి, కర్రెన్న, రంగన్న, పుసులూరు రామకృష్ణారెడ్డి, బొల్లవరం చాంద్ బాషా, ఎంపిటిసి మస్తాన్ పాల్గొన్నారు.

# గర్భధారణల మధ్య అంతరం అవసరం

## - కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా


పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గర్భధారణల మధ్య అంతరం అవసరమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రపంచ జనాభా దినోత్సవం, బాల్య వివాహాలను నిరోధించాలి అనే అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపు కుంటామని అందులో భాగంగా ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు జిల్లా అంత టా నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు, కౌమార గర్భా ల నివారణకు కృషి చేయాలన్నారు. స్త్రీల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. పి. శాంతికళా, జిల్లా కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. ఎల్. భాస్కర్, సంచార వైద్యం నోడల్ అధికారి డా. ఎం రఘు, జిల్లా టీకారణ అధికారి డా. వై. నాగప్రసాద్, ఆర్‌బిఎస్‌కె ప్రాజెక్టు అధికారి డా. మహేశ్వరప్రసాద్, మాస్ మీడియా అధికారి పి శ్రీనివాసులు శెట్టి, గణాంక అధికారి పి. హేమసుందరం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

- పశ్చిమ రైతుల జీవనాడి ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం గ్రీన్ సిగ్నల్ రివర్స్ టెండరింగ్ పేరుతో ఆనాడు వైసీపీ నాశనం చేసింది
- రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే


సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** 2014-19లో పశ్చిమ రైతుల జీవనాడైన రాజోలి డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ప్రాజెక్టును ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు రూ. 1986 కోట్లతో మంజూరు చేస్తే.. దాన్ని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో ఆ ప్రాజెక్టును అటకెక్కించింది. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆర్డీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి రైతుల పక్షపాతిగా, రాయలసీమ పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలబడ్డారు' అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సోమప్ప సర్కిల్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆర్డీయస్, వేదవతి ప్రాజెక్టులను ముందుకు సాగించాలని అనుమతి ఇవ్వడం పట్ల రాయలసీమ, ఎమ్మిగనూరు ప్రజల తరఫున ఆయనకు పాదాభివందనం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగు తాగునీరు పుష్కలంగా అందుతాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారంగా రాయలసీమ బిడ్డగా క్యాబినెట్లో ఈ ప్రాజెక్టును చేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి పాలన సంక్షేమం అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తూ పాలన కొనసాగుతుందని, రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నాంది పలకడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, ఎమ్మిగనూరు నందవరం, గోనెగండ్ల మండలాల కన్వీనర్లు ఖాసీం అలీ, కేటీ. వెంకటేష్, తిరుపతయ్య నాయుడు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# దిగువ కాలువకు జరగుతున్న లైనింగ్ పనులను పరిశీలించిన బోర్డు ఎస్‌ఈ


నాణ్యతగా నిర్మించాలంటున్న బోర్డు ఎస్‌ఈ

**హొళగుంద,మేజర్‌న్యూస్:** తుంగభద్ర దిగువ కాలువ నాలుగవ సబ్ డివిజన్ పరధిలోని జరగుతున్న అధునికరణ లైనింగ్ పనులను బోర్డు ఎస్‌ఈ నారాయణనాయక్ శుక్రవా రం పరిశీలించారు. తుంగభద్ర జలా శయం నుండి గురవారం దిగువ కాలువకు నీటిని విడుదల చేయడం తో 210 కిలో మీటర్ నుండి 220 కిలో మీటర్ వరకు కోట్లాది రూపాయిలు నిధులను వెచ్చించినిర్వహిస్తున్న పనులు ఎంత వరకు జరగుతున్నాయన్న విషయంపై ఆయన కాలువపై పర్వేక్షించారు. లైనింగ్ పనులకు ఇనుప కడ్డిలు వేసి కంకర వేస్తుడంగా ఆయన పరిశీలించి పనులను నాణ్యతగా నిర్మించాలని సదరు కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. పనుల విషయంలో రాజీ పడేదిలేదన్నారు. కాలువకు ఐదారు రోజులో నీరు చేరే అవకాశం ఉందని పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఎస్‌డిఓ సురేశ్, ఎస్‌ఓ విజయ్‌కుమార్ ఉన్నారు.

సిబ్బంది కొరతతో నెట్టుకొస్తున్న రెండు ప్రభుత్వ ఆసుపత్రులు

నారాయణపురం ఆసుపత్రిలో భర్తీ కానీ 3స్టాఫ్ నర్సు పోస్టులు

బండి ఆత్మకూరు ఆసుపత్రిలో ఒక స్టాఫ్ నర్సుతో వైద్య సేవలు

సిబ్బంది కొరతపై నిర్లక్ష్యంగా ఉన్న జిల్లా అధికారులు

గిరిజనలకు వైద్య సేవల పట్ల ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి

# ప్రభుత్వాసుపత్రిలో.. స్టాఫ్ నర్సుల కొరత



బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెండు బండి ఆత్మకూరు నారాయణపురం గిరిజన ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్య సేవలు అందించడానికి సరిపడ ఉండాల్సిన సిబ్బంది లేక ఉన్న సిబ్బందితోనే ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ నెట్టుకొస్తున్నాయి. గత మూడేళ్ల నుండి స్టాఫ్ నర్సు కొరతతో నారాయణపురం బండి ఆత్మకూరు ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయి. వివరాలకు వెళ్తే బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు ముగ్గురు చొప్పున ఆరుగురు స్టాఫ్ నర్స్ లను నియమించాల్సి ఉండగా , గత మూడేళ్ల నుండి రెండు ఆస్పత్రులలో ఇద్దరు స్టాఫ్ నర్సులు చొప్పున వైద్య సేవలు అందజేస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీలలో బండి ఆత్మకూరు ఆస్పత్రిలో పనిచేస్తున్న ఒక నర్సు నంద్యాలకు బదిలీ కాగా, ఆమె స్థానంలో ఇప్పటివరకు జిల్లా వైద్యాధికారులు మరో నర్సును నియమించకపోవడం విమర్శలకు తావిస్తుంది. అలాగే నారాయణపురం గిరిజన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ముగ్గురు స్టాఫ్ నర్సులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా వారి స్థానంలో ఒకరిని కూడా జిల్లా అధికారులు నియమించకపోవడం విశేషం. నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో సిబ్బంది లేకపోవడంతో గిరిజనులకు ముఖ్యంగా మహిళలు గర్భిణీలకు వైద్య సేవలు స్టాఫ్ నర్స్ లేకుండా ఏ విధంగా అందజేస్తారో తెలియని పరిస్థితి. మరోవైపు బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక నర్సు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు వైద్య సేవలతో పాటు కాన్పుల కోసం వస్తున్నారు. ఆసుపత్రి పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు కాన్పుల కోసం వస్తే ఉన్న ఒక స్టాఫ్ నర్స్ తో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కరే విధులు నిర్వహిస్తుండడంతో చేసేదేమీ లేక వైద్యాధికారులు ఎమ్ ఎల్ హెచ్ పి ,ఏఎన్ఎంలతో అత్యవసర సమయాలలో ఆసుపత్రిలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. గత మూడేళ్లుగా వివిధ రూపాల్లో జిల్లా ఉన్నతాధికారికి బండి ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో స్టాఫ్ నర్స్ కొరత సమాచారం అందజేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోపోవడంతో వివిధ వైద్య సేవల కోసం వస్తున్న మహిళలు వృద్ధులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తరించడంతో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుండడం విశేషం. అందుకు సరిపడ సిబ్బందిని నియమించాలని జిల్లా వైద్యాధికారులకు మండల ప్రజలు కోరుతున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇచ్చినా, నడిపినా కఠిన చర్యలు

**– 6నెలల్లో 640 కేసులు నమోదు – జిల్లా ఎస్పీ**


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వాహన యజమానులు, తల్లి దండ్రులు 18ఏళ్ల వయసు కంటే తక్కువ ఉన్న మైనర్లకు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సి లింగ్ నిర్వహించి వదిలివేస్తామన్నారు. మరలా ఇలాగే వాహ నాలు నడుపుతూ పట్టుబడితే రూ.5వేలు జరిమానా విధించ డం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా అదేవిధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్‌ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కార ణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరు జిల్లా పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గత 6నెలలో 640 కేసులు నమోదు చేసి జరిమానాలు విధించామని తెలిపారు.

## వైద్య గురువులు విలువలతో కూడిన విద్య నేర్పాలి

**– మెడికల్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తాం**

**– డిజిటల్ లైబ్రరీ ప్రారంభం**

**– ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్**


లైబ్రరీని ప్రారంభిస్తున్న వీసీ చంద్రశేఖర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** వైద్య విద్యను అభ్యసించే విద్యార్థు లు అంకితభావంతో నేర్చుకొని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి వైద్యులు అంటే దేవుళ్లే అనే భావనను ప్రజల్లో పెంపొందించాలని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మెడికల్ కాలేజీని సందర్శించి మధ్య కళాశాలలో డిజిటల్ లాబరేట రీని ఇండోర్ గేమ్స్‌ను అకాడ మిక్ డిఎంఏ డాక్టర్ రఘునందన్‌తో కలిసి ప్రారంభించారు. అన్ని విభాగాల అధిపతులు ప్రొఫెసర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు వైద్య విద్యను నేర్పించే గురువులకు ఎంతో బాధ్యత ఉందని ఉత్తమ వైద్యులను సమాజానికి అందించాలన్నారు. వైద్య విద్యార్థులకు హాజరు శాతం తప్పనిసరి అన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీ నందు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం చంద్రబాబునాయుడు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య విద్య ప్రక్షాళనకు, ఆసుపత్రుల అభివృద్ధికి దోహద పడతారన్నారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను ఆరు నెలల్లో సందర్శించి రివ్యూ చేస్తానని తెలియజేశారు. మెడికల్ కాలేజీ రీసెర్చ్ కార్యక్రమాలకు ప్రతి మెడికల్ కాలేజీకి రూ.1 కోటి కేటాయిస్తున్నామన్నారు. పారా మెడికల్ కోర్సులకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని అనుమతులు ఇస్తామన్నారు. వైద్య కళాశాల మధ్య సాంస్కృతిక గేమ్స్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. వైద్య పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని సెంటర్లలో ఆన్‌లైన్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య కళాశాల సమస్యల పరిష్కారం కొరకు ఈఎంఈ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా కళాశాలలో పనిచేయడం అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మొట్టమొదట కర్నూలు మెడికల్ కాలేజీని సందర్శించి శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో వీలైనన్ని సమస్యలు పరిష్కరిస్తామని తదుపరి సందర్శనలో హాస్టల్స్‌ని కూడా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరిచరణ్, డా. రేణుకా దేవి, డా. విజయ ఆనంద్ బాబు, డా. సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, సిడిఎస్ కమిటీ సభ్యులు ఏపి ఎంఐడిసి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వర్షానికి కోతకు గురి అయిన జాతీయ రహదారి

- 340సి రహదారి నాణ్యత పై ప్రజల్లో సందేహాలు?
- కర్నూలు అమరావతి జాతీయ రహదారి 340 సి నిర్మాణంలో కొరబడిన నాణ్యత ?

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని కృష్ణరావుపేట తుమ్మ లూరు గ్రామాల మధ్యలో వెళుతున్న జాతీ య రహదారి 340 సి నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తే గురువారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డు కోతకు గురి కావడం లోతైన గుంత ఏర్పడింది గ్రామం లోకి బస్సు మరియు ఇతర వాహనాలు వెళ్లలేని దుస్థితి ఏర్పడింది హైవే నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకం రోడ్డు వేశా రని వాహనదారులు అటు గ్రామస్తులు మండిపడుతున్నారు. వీటికి జాతీయ రహ దారి పర్యవేక్షణ కరువైందని నిత్యం ఎంతో రద్దీగా రహదారిని ఉన్నత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇంత పెద్ద జాతీయ రహదారి నిర్మాణం ఎంత జాగ్రత్త తో నిర్మించాలి కానీ అధికారుల పర్యవేక్షణ కరువైనట్లు స్పష్టంగా తెలుస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికా రులు స్పందించి జాతీయ రహదారి



నిర్మాణంలో నాణ్యత తో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బిఎల్ఓలకు శిక్షణ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కల్లూ రు ఎంపిడిఓ కార్యాలయంలో 4వ బ్యాచ్ బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఏఈఆర్ఓ, తహశీల్దార్ ఆంజనేయులు ఆద్వర్యంలో నిర్వహిం చారు. 138–పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్ఓ ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు బిఎల్ఓలకు శిక్షణ కల్పించినట్లు తహశీల్దార్ తెలిపారు. అస్సెస్మెంట్ పరీక్ష ఆన్‌లైన్ నందు నిర్వహించి సంబంధిత 40మంది బిఎల్ఓలకు సర్టిఫికేట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, రంగస్వామి, విఆర్ఓ ఖాదర్ బాషా, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.


బిఎల్ఓలకు సర్టిఫికేట్లు అందచేస్తున్న తహశీల్దార్

## కూటమి పాలనలోనే సుపరిపాలన సాధ్యం

**డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


గజమాలతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కోట్ల దంపతులను స్వాగతం పలుకుతున్న గ్రామ నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వపాలన లోనే సుపరిపాలన సాధ్య మౌతుందని డోన్ నియోజక వర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బావిపల్లె, హుస్సే నాపురం, పిఆర్.పల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ గడిచిన ఏడాదికాలంలోనే ప్రజలకు ఇచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వా నికే దక్కిందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, ప్యాపిలి మండల ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, బత్తుల రమేష్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, కొంగనపల్లి మధు, గుడిపాడు వెంకటరెడ్డి, నల్లమేకలపల్లె రాజశేఖర్‌నాయు డు, జక్కసానికుంట్ల ఆదిరెడ్డి, మహేష్‌యాదవ్, మామిళ్ళపల్లి మోహన్, బోయిన్‌చెరువు ఎల్లె కిష్టయ్య, శ్రీరాములు, బావిపల్లె లింగన్న, ప్రసాద్, సతీష్, పిఆర్.పల్లి జయరాంరెడ్డి, నాగేశ్వరరావు, హుస్సేనాపురం చంద్రశేఖర్, శ్రీను, బీజేపి నాయకులు దామోదర్‌నాయు డు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షులుగా ముల్లా రసూల్


ముల్లా రసూల్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షులుగా ముల్లా రసూల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం అయన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బుట్టా రేణుక, పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వైసీపీ పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని, ఈ పదవికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ నాయకులు ముల్లా రసూల్ ను సన్మానించారు.

## చెంచులక్ష్మీ, అమృతవల్లి అమ్మవార్లకు నవ కలశ తిరుమంజన సేవ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం సందర్భంగా ఎగువ అహోబిలం చెంచులక్ష్మి దేవి అమ్మవారికి, దిగువ అహోబిలంఅమృతవల్లి అమ్మవార్లకు నవకలశ తిరుమంజన సేవ జరిగింది. జేష్ట మాసంలో వచ్చే మొదటి శుక్రవారం ఎగువ దిగువ అహోబిల ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్ల మూలమూర్తులకు నవకలశాలతో అభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి జై సమసంలో వచ్చే మొదటి శుక్రవారం అమ్మవార్ల మూలమూర్తులకు నవకలశాలతో అభిషేకించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.


నవ కళాశాలతో జలాలను అభిషేకానికి తీసుకెళుతున్న దృశ్యం

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి చీరె, సారె సమర్పణ


అమ్మవారికి చీరె, సారె సమర్పిస్తున్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు ఆశాఢమాసం పౌర్ణమి అనంతరం మొదటి శుక్రవారం సందర్భంగా స్త్రీల సౌభాగ్యం కొరకు లోక క్షేమం కొరకు అమ్మవారికి చీరె, సారె మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మొదట ఆలయం నందు నిత్యార్చన పూజలు చేసి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ఆలయ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి గ్రామంలో గల శ్రీ భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారి ఆలయంలో చీరె, సారె పూజ చేసి ఊరేగింపుగా మహిళా భక్తులందరూ వారి ఇండ్ల నుండి చీరె, సారె తీసుకొని అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.

## పంచాయతీ పురోగతులకు అందరూ చర్యలు తీసుకోవాలి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామ పంచాయతీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాజేంద రాజేంద్ర ప్రసాద్‌పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ బరనణలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0, 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ కార్యద ర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎం లకు, మండల్ లెవె ల్ ఆఫీసర్లకు శుక్రవారం ఒకరోజు శిక్షణ ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ యొక్క సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలు సాధించే దిశగా తొమ్మిది థిమ్ లకు సంబంధించి గ్రామ, మండల స్థాయిలలో అభివృద్ధి ప్రగతికి సంబంధించి మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణ పూర్తి చేశారు. ఎంఈఓ అనురాధ,పిఆర్ ఏఈ కొండారెడ్డి,ఏపిఓ ఖాసీం,ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుశీల, శిక్షకులు సుజాత,కిరణ్ ఎంసీఓ రాజ్‌కుమార్,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


శిక్షణ ఇస్తున్న దృశ్యం

## దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణం నందు వికలాంగులు, వృద్దుల సంక్షేమం కొరకు ప్రత్యేక అసెస్మెంట్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఏడిఐపి పథకం కింద ఉచితంగా అందించే బ్యాటరీ సైకిళ్ళు, ట్రై సైకిళ్ళు, వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలు వంటి పరికరాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి లబ్దిదారులతో మాట్లాడుతూ పథకం ద్వారా లబ్ది పొందబోయే దివ్యాంగులు, వృద్దులకు అందుబాటులో ఉన్న పరికరాల గురించి వివరించారు. ఇలాంటి పరికరాల ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, డోన్ మండల ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, సంబందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం ఒకవైపు.. అభివృద్ధి మరోవైపు.. చంద్రబాబు ధ్యేయం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా నందికొట్కూరు చీఫ్ అబ్జర్వర్ దేవర్ల మురళి ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను టిడిపి అమలు చేసిన విధానాన్ని వివరించారు. సుపరిపాలనలో–తొలి అడుగు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే దీపం పథకం 1.0 అని పెట్టిమహిళా మణులు వంటింట్లోపడుతున్నటువంటి ఇబ్బందులను గ్యాస్ సిలిండర్ లు ద్వార తీర్చారని, మరల మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏదైతే సంవత్సరనికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారో, ఆ హామీ నిలబెట్టుకుంటూ దీపం 20 పథకాన్ని అమలు చేయడం జరిగింది ఆగస్టు 15 నుంచి మహిళలకు వారి వారి జిల్లాలలో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రమేష్ రెడ్డి నందికొ ట్కూరు నూతనసహకార సొసైటీ ఛైర్మన్ ముర్తుజావలి యువజన విభాగం నాయకుడు యరబం ప్రమోద్ రెడ్డి, రంగస్వామి శ్రీనివా సులు డీలర్ పుల్లన్న జనార్దన్ గౌడ్ మౌలాలిఇంతియాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నందికొట్కూరు చీఫ్ అబ్జర్వర్ దేవర్ల మురళి

# బాబు మోసాలను నిలదీద్దాం..

**- గోనెగండ్లలో వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం**


మాట్లాడుతున్న మండల కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు చేయకుండా ప్రజలను మోసగించిన ప్రభుత్వాన్ని నిలదీయాలని మండల కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి బందెనవాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు మురళి నాయుడు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం గోనెగండ్లలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్దాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు హామీలు అమలు చేయకుండా అందరినీ మోసగించారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలు పేరిట ఎన్నికల సమయంలో ఇంటింటికీ బాండ్లు పంపిణీ చేశారని, అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకపోతే నిలదీయండంటూ చెప్పారన్నారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వం పేరిట వస్తున్న నాయకులను బాండ్లు తీసుకుని నిలదీయాలన్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. చంద్రబాబు చేసినమోసాలనుఇంటింటికీ వెళ్లివివరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక విభాగ కార్యదర్శి కాశీరెడ్డి, ఉపాధ్యక్షుడు చికెన్ రాజా, వైఎస్సార్సీపీ నాయకులు ఎస్బీ మన్సూర్, భాస్కర్ రెడ్డి, దొరబాబు, డాక్టర్ శ్రీనివాసులు, నాయుడు,గోవింద్, ఉరుకుందు రెడ్డి, నదిముల్లా, మాబువలి, రంగారెడ్డి, రాముడు, ఉరుకుందు, రహిమాన్, గంగాధర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదే లే.. ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం..!

- 13 నెలల్లో ఆదోనికి ఏం చేశావో, ఎన్ని నిధులు తెచ్చావో ఎమ్మెల్యే ప్రకటించాలి
- ఆదోని ఎమ్మెల్యేగా 25 ఏళ్లపాటు ఉంటానని ప్రకటించుకోవడం విడ్డూరం
- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి
- విస్తృతస్థాయి సమావేశానికి భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు
- కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..
- జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి పిలుపు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'అక్రమ కేసులకు మేం భయపడే ప్రసక్తే లేదు. తనను నమ్ముకున్నజనంకోసం ఇక తగ్గేదేలే..ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి అధికారంలోకివచ్చిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం..'అని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తేల్చి చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక రోషన్ గార్డెన్ లో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎస్వీమోహన్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రసంగించారు. అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడంతో పాటు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి పేదల వద్దకే సుపరిపాలన తీసుకొచ్చారని గుర్తు చేశారు. అమ్మఒడి,రైతు భరోసా,పెన్షన్లు, చేయూత, పేదలకు ఇంటి పట్టాలు వంటి పథకాలతో వైయస్ జగన్ తండ్రి బాటలోనే సంక్షేమ పాలన ను కొనసాగించారని పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్ల ఏడాది లోపే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. గుంటూరు,చిత్తూరు పర్యటనలో జగనన్నకు వస్తున్న జనప్రభంజనమే అందుకునిదర్శనంఅన్నారు. ఎమ్మెల్యే పార్థసారథిని ఉద్దేశించి సాయిప్రసాద్ రెడ్డి వ్యంగస్త్రాలు సంధించారు. తాను 25 ఏళ్ల పాటు ఆదోని ఎమ్మెల్యేగా కొనసాగుతానని ఎమ్మెల్యే ప్రకటించుకోవడంవిడ్డూరంగా ఉందన్నారు. ఆదోనిలో ఇసుక, గరుసు దందా, కోడిగుడ్లు, బ్రాందీ షాపులు, కాంట్రాక్టర్ల దగ్గర డబ్బుల వసూళ్లు, అక్రమ రేషన్ బియ్యం వంటి అనేక అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నా.. ఎమ్మెల్యే మాత్రం తన ప్రమేయం ఏమీ లేనట్టుగా మాటల గారడీని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మాటలన్నీ ఉత్తమాటలే అని ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన 13 నెలల్లో ఆదోనికి ఏం చేశావో? ఎన్ని నిధులు తీసుకొచ్చావో ముందు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకి దమ్ముంటే మాటలతో కాదు ఆదోని అభివృద్ధిని చేతల్లో చూపించాలని సాయిప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. అనంతరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అప్పట్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, 108వాహనాలు, మైనారిటీలకు4శాతం రిజర్వేషన్లు, పెన్షన్లు వంటి పథకాలుఒక బ్రాండునుసెట్‌చేశారు. అదే ఒరవడిలో సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ, మెడికల్ కాలేజీలు, అమ్మ ఒడి, రైతు భరోసా వంటిపథకాలను తండ్రి బాటలోనే తనయుడు వైయస్ జగన్ కూడా ఒక బ్రాండ్‌ను సెట్ చేశారన్నారు. అదే చంద్రబాబు అయితే తన తండ్రి, మామలను వెన్నుపోటు పొడవడమేగాక, సూపర్ సిక్స్ పథకాలను అటకెక్కించి ఐదు కోట్ల మంది ప్రజలను వెన్నుపోటు పొడిచి వెన్నుపోటు అంటే చంద్రబాబు ఒక బ్రాండ్ గా నిలిచారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ శ్రేణులకు ఎస్వీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఎన్నికల్లో మూడు పార్టీలతో కలిసి చంద్రబాబు అనేక అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి బాబు షూరిటీ – మోసం గ్యారంటీ అన్నచందంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారిగా సాయిప్రసాద్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో అశేష జన ప్రదర్శనతో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదోనిలో మరో సారి తన సత్తా చాటినట్లయ్యిందని విశ్లేషకులు భావిస్తున్నారు.



సభలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎస్వి మోహన్ రెడ్డిలు

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో రాష్టం అభివృద్ధి జరుగుతుందని,గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని శాలివాహన ఫెడరేషన్ మాజీ చేర్మెన్, టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు.శుక్రవారం మండలం పరిధిలోని పెండెకల్లులో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విధ్వంసం నుండి వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ రాష్టం పయనిస్తుందన్నారు. ఏడాదిలోని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,మాజీజడ్పీచైర్మన్‌బత్తిన వెంకటరాముడు,చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,శ్రీనివాసులు గౌడ్, మసాలా శ్రీనివాసులు,ఫీల్డ్ అసిస్టెంట్ కవింద్ర,తిమ్మప్ప, మైరాముడు,రాజశేఖర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మీలో ఒక్కడు మనోజ్ రెడ్డి' త్వరలో వస్తున్నాడు

- ◆ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి వెల్లడి
- ◆ అధికారాన్ని కోల్పోయి ఏడాది దాటినా.. వైసీపీలో అదే ఊపు అదే జోరు
- ◆ జయమనోజ్ రెడ్డి పేరు చెప్పగానే ఈలలు కేరింతలతో దద్దరిల్లిన సభ

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆయన అధికారాన్ని కోల్పోయి ఏడాది దాటింది. అయినా ప్రజల్లో, కారకర్తల్లో అదే ఊపు.. అదే ఉత్సాహం అదే జోరు ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకున్నారు ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి. శుక్రవారం జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన అశేష జనవాహినే అందుకు రోషన్ గార్డెన్ వేదికయ్యింది. ఆ సభలో కార్యకర్తలను ఉత్సాహ పరచడానికి తండ్రి సాయిప్రసాద్ రెడ్డి తన ప్రసంగంలో తన ముద్దుల తనయుడు యువనేత జయమనోజ్ రెడ్డి పేరు ఎత్తగానే.. జై సాయి.. జై జై మనోజ్ రెడ్డి నినాదాలతో కార్యకర్తల ఈలలు, కేరింతలతో ఒక్కసారిగా రోషన్ గార్డెన్ ప్రాంగణమంతా దద్దరిల్లిపోయింది. కొంతమంది నాయకులు ఓర్వలేకనే తన కుమారుడుపై అనవసరంగా విమర్శలు చేస్తున్నారని సాయిప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ రెడ్డికి కూతురు పుట్టింది. వారి మంచి చెడులు చూసుకోవాలి కాబట్టి ప్రస్తుతం అతను హైదరాబాదులో ఉంటున్నారని స్పష్టతనిచ్చారు. తమకూ ఒక కుటుంబం అంటూ ఉండదా? వారి బాగోగులు చూసుకోకూడదా? అని ప్రశ్నించారు. తాము ఎక్కడ ఉంటున్నా మా ధ్యాసంతా ఆదోని నియోజకవర్గంపైనే ఉంటుందని స్పష్టం చేశారు. తమ



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

కుటుంబంతో పాటు తమని అభిమానించే వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల యోగ క్షేమాలు కూడా తమకు ఎంతో ముఖ్యమని తెలిపారు. తన కుమారుడు రాక కోసం జనం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మొన్న జరిగిన ఆయన జన్మదిన వేడుకలే అందుకు నిదర్శనని వ్యాఖ్యానించారు. మీ అందరి కోసం జయమనోజ్ రెడ్డి త్వరలోనే ఆదోనికి వస్తున్నాడని కార్యకర్తల కేరింతల మధ్య సాయిప్రసాద్ రెడ్డి ప్రకటించడం పట్ల వైసీపీ శ్రేణుల్లో ఆసక్తి రేపుతోంది. మనోజ్ రెడ్డి రాకను పురస్కరించుకొని వైసీపీ యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని ఆహ్వానిస్తున్నామని, ఆదోనిలో మీ అందరి సమక్షంలో ఒక పెద్ద సెలబ్రేషన్ చేయబోతున్నట్లు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

# నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు కర్నూలు నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారాలతో కృషి చేద్దామని నూతన కమీషనర్ పులిగుండ్ల విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కర్నూలు నగర పాలక కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహధారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కుల స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామన్నారు.



పదవీ బాధ్యతలు చేపట్టిన కమీషనర్ విశ్వనాథ్

ప్రస్తుతం నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత కారణంగానే కొన్ని పనులు జరగడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని త్వరలోనే సిబ్బందిని నియమించుకుని పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. గతంలో ఆయన తెలంగాణ, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో, ప్రజల సహకారంతో ముందుకెళ్తానని ఆయన విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో మొదటగా అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడులు కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్యాధికారి డా. విశ్వేశ్వరరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే చెప్పడం కాదు.. చేసి చూపించడం

**– సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటూ డప్పులు కొట్టుకుంటూ చెప్పడం వైసిపి ప్రభుత్వానిదైతే , అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించేది కూటమి ప్రభుత్వమని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుపరిపాలనలో ముందడుగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రహమత్ నగర్‌లో ఎమ్మెల్యే బుడ్డా పర్యటించారు. ఎమ్మెల్యేకు రహ్మత్ నగర్ నాయకులు, కాకర్తలు , అభిమానులు, ప్రజలు పుష్పగుచ్ఛాలు , పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధిపై వివరిస్తు వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ ప్రజలను నమ్మించి ఓటు వేయించుకొని నట్టేట ముంచడం తమ నైజం కాదని, అది ఒక్క వైసిపికే దక్కుతుందన్నారు. కాగితాలకే పరిమితమైన అభివృద్ధి చేసి గొప్పలు చెప్పుకోవడం మాకు చేతకాదని, అభివృద్ధి అంటే చేసి చూపించడమే కూటమి ప్రభుత్వ నైజమన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అందిస్తు సుపరిపాలనతో ముందుకు సాగుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఏడాదిలోనే సుపరిపాలన అందించి ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నా మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, క్లస్టర్ ఇన్చార్జి షాబుద్దీన్, నాయకులు ఖాజ, రఫీక్, అజామ్, గౌస్ఆజాం, తదితరులు పాల్గొన్నారు.



సుపరిపాలన గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# సుపరిపాలనతో ముందడుగు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** సుపరిపాలనతో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచానిమహేష్, కౌన్సిలర్ వాహిద్, క్లస్టర్ ఇంచార్జి కామార్తి మహేష్‌లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 156 బూత్‌లో ఇంటింటికివెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిందని, ఏడాదిలోనే రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి ఇచ్చిన ఘనతసీఎంచంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగిడె నాగరాజు బూత్ ఇంచార్జిలు ఖలీల్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## కోట కందుకూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు కోట కందుకూరు గ్రామంలో సుపరిపాలన తొలి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు కరపత్రాల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్సిపల్లి ఇస్మాయిల్, అర్జీగారినరసింహుడు, నర్సిపల్లిమహబూబ్ బాషా, అర్జీ గారి పెద్ద లక్ష్మీనరసయ్య, పార్ష కొండయ్య, ఒక్కపెళ్ల మహబూబ్ బాషా, అర్జీగారి ఎర్రన్న, కోటమీది హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఛైర్మెన్ల ఎన్నిక



నక్క నాగరాజు,



కెఐ శేషాద్రి

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి సొసైటీ ఛైర్మెన్‌గా కంబాలపాడు మాజీ సర్పంచ్ కె.ఐ శేషాద్రి,కోయిలకొండ సొసైటీ ఛైర్మెన్‌గా చిట్యాల గ్రామానికి చెందిన నక్క నాగరాజును టీడీపీ పార్టీ నియమించింది.ఈ మేరకు ఇరువురు శుక్రవారం ఆయా సొసైటీల కార్యాలయాలలో పదవులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సొసైటీలలో అక్రమాలను అరికట్టి మండల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సిఈఓలు,శివన్న,రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ




**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమై నంతత్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు , భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. శుక్రవారం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు పరికరాలు అందజేత

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ అలీలాల్ తన తండ్రి ఆర్‌టిసి కండక్టర్ పిఎస్.లాలుభాష జ్ఞాపకార్థం వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు దాదాపు రూ.40వేలు విలువ చేసే ఐసియు బెడ్ సెట్, వీల్ చైర్, సక్షన్ యంత్రాన్ని శుక్రవారం ఆసుపత్రి సూపరిండెంట్ ఎం.బాలచంద్రారెడ్డికి అందజేశారు. అనంతరం అలీని వారు అభినందించారు. వైద్యులు రంగస్వామి, సాహిత్య, మిత్రుడు మోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం | 12 జూలై 2025




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయానికి చికిత్స అవసరమని కార్యాలయానికి చికిత్స అవసరమని కార్యాలయానికి పనిమీద వచ్చి వెళ్లేవారు అనుకుంటున్నారు. ప్రతి శాఖలోను కింది స్థాయి శాఖలు అందులో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు తప్పు చేస్తే జిల్లా కార్యాలయాలు వాటిని సరిదిద్దుతూ చర్యలు తీసుకుంటాయి ఇదీ పద్ధతి. కానీ జిల్లాలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య కేంద్ర కార్యాలయానికి సంబంధించిన చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. విధులకు ఇంటి నుండి వచ్చే సమయంలో ఒక గంట ఆలస్యంగా వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే సమయం మాత్రం నిక్కచ్చిగా పాటి స్తారు. ఈ కార్యాలయంలో చాలామంది ఉద్యోగులు మద్యాహ్నం నుండి విధులకు సున్నా చుడుతు న్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. అయితే ఇది నిజంగానే నగ్న సత్యమని శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయంలో చాలామంది అధికారులు మధ్యాహ్నం 1.30గంటల నుండి 4గంటల వరకు విధులకు హాజరు కాలేదు ఇదే ఉదాహరణ. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఒక ప్రోగ్రాంలో పాల్గొని వెళ్లిన అనంతరం 4వరకు అధికారి యొక్కరూం లో ఉన్న ఫ్యాన్ మాత్రం విధులు నిర్వహిస్తుంది. జిల్లా వైద్య అధికారి మాత్రం తన సీటులో లేరు.

# ఈ వైఫల్యం ఎవరిది..!

- వైద్య ఆరోగ్య కార్యాలయానికి చికిత్స అవసరం
- విధుల పట్ల నిర్లక్ష్యం..కుంటిసాకులు చెబుతున్న..వైనం
- మధ్యాహ్న భోజనానికి వెళ్లి నాలుగు అవుతున్నా రాని అధికారులు
- అటెండర్‌లతో, సిసిలతో బొంకు సమాధానాలు
- జిల్లా అధికారి ఆకస్మీక తనిఖీలు అవసరం
- నిద్రావ్యవస్థలో అధికార యంత్రాంగం
- రాష్ట్ర ప్రభుత్వ జోక్యం అవసరం

అయితే..సమయపాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగం అవసరమా ప్రజలు జిల్లా వైద్యాధికారి ఎక్కడా..? అని ప్రశ్నిస్తే మేడం క్యాంపుకు వెళ్లారని సిసి తెలుపుతున్నాడు. ఆ అధికారి యొక్క వాహనం కార్యాలయం ముందే ఉంది కదా అని ప్రశ్నిస్తే..? మేడంకు రెండు వాహనాలు ఉన్నాయని అధికారి యొక్క సిసి బొంకు చెబుతున్నాడు. జిల్లా స్థాయి అధికారులు ఒక ప్రోగ్రాంకు వెళ్లి సంబంధిత శాఖలను తనిఖీ చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఫోటోలు తీసి పంపిన తర్వాత అటునుంచి అటే మాయమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్యాలయంలోనే కొన్ని విభాగాలకు ప్రభుత్వ ఉద్యోగులు తాళం వేసి వెళ్లారు. కొందరు అధికారులు 4గంటలకు ఆఫీస్‌కు వస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఇలా ఉంటే మరి పట్టణ, గ్రామీణ ప్రాంతీల్లో ఉన్న శాఖల పరిస్థితి ఎలా ఉంటుందో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజకీయ నాయకులు ఆలోచించాలి, ఈ పరిస్థితికి కారణం ఏంటో..? ఎందుకని ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ఇంత నిర్లక్ష్యం చేయాల్సి వస్తుంది. ఉద్యోగులకు ఉద్యోగాలు అవసరం లేకుంటే విధులకు రాజీనామా చేసి రాష్ట్రానికి మంచి చేయండి ఈ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులు కోకొల్లలుగా ఉన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులను విధుల నుండి తప్పించి నీతినిజాయితీతో పనిచేసే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ప్రభుత్వ అభివృద్ధికి ఎంతో కీలకంగా ఉపయోగపడతారు. ఉద్యోగం యొక్క విలువ తెలుసుకుని అంతఃకరణశుద్ధితో విధులు నిర్వహిస్తారు. జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయంలోని అధికారులను పాత్రికేయులు వివరణ అడిగితే ఈ కార్యాలయంలోని ప్రభుత్వ అధికారులు మీకు ఇష్టం వచ్చినది రాసుకోండి..మాకు ఏం భయం లేదని..నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. ఇందుకు చేసే విధుల పట్ల ఈ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇంత ధీమా. ఇటువంటి వారిపై చర్యలు తీసుకునే వారే లేరా ఉంటే ఏం జరుగుతుందో వేచిచూడాల్సిందేనని కార్యాలయానికి వచ్చేపోయే ప్రజలు, చిన్న ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. పూర్తి ఆధారాలతో సూర్య దినపత్రికలో మరో శీర్షికతో కథనం కొనసాగుతుంది.

## నిరక్షరాస్యతను నిర్మూలించాలి

**– జెసి డా. నవ్య**



పాల్గొన్న అధికారులు

మాట్లాడుతున్న జెసి నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అక్షర ఆంధ్ర ద్వారా నిరక్షరాసత్యను నిర్మూలించా లని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అక్షరాంధ్ర కార్యక్రమ నిర్వహణపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జెసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి డా.బి నవ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 2029నాటికి 100 శాతం అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్షఱ ఆంధ్ర కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగా 2025-26 ఆర్థిక విద్యాసంత్సరానికి గాను 15నుండి 59సం॥ల మద్య వయసు గల 1,61,914మంది నిరక్ష్యరా స్యులను అభ్యాసకులుగా నమోదు చేసుకోవాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ శాఖల వారి పరిధి నందు గల నిరక్ష్యరాస్యులను గుర్తించి మ్యాచింగ్-బ్యాచింగ్ నిర్వహించి, వాలంటీర్‌లను ఎంపిక చేసి ఒక్క వాలంటీర్ ద్వారా 10మంది నిరక్ష్యరాస్యులను నమోదు చేయించి కార్యక్రమ విజయానికి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 7న ప్రాంభించబడి, మార్చి-2026నాటికి 200గంటలు(రోజుకు 2గంటలు చొప్పున) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్షర ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమం ద్వారా నిరక్షరాసులను అక్షరాస్యులుగా చేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిఆర్‌డిఎ పిడి వైపి రమణారెడ్డి, మెప్మా పిడి యం నాగశివలీల, డ్వామా పిడి వెంకటరమణయ్య, డిపిఓ బాస్కర్, డిడిఐ పిఆర్‌కె జయమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిప్యూటీ డిఈఓ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన కలెక్టర్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కి కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష పుష్ప గుచ్చం అందచేసి స్వాగతం పలికారు.శుక్రవారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వెంకట జ్యోతిర్మయి ని కర్నూలు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు ఆయనతోపాటు ఏర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా న్యాయమూర్తి కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మధ్యవర్తిత్యంపై అవగాహన కల్పించారు. మధ్యవర్తిత్వ వారోత్సవాల్లో భాగంగా న్యాయవాదులకు అవగాహన కల్పించినట్లు లీలా వెంకట శేషాద్రి తెలిపారు. మధ్యవర్తిత్వంపై కేసు ఎలా పరిష్కరించాలనే దానిపై సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మీడియేషన్ వల్ల కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరిస్తారో తెలియజేశామన్నారు. న్యాయవాదుల సహాయ సహకారాలుంటే కేసులు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్‌చౌదరి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, హైకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ రవి గువేరా, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

## కర్నూలు నగర అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**– మంత్రి టీజీ భరత్**



శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీలకు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.75.70లక్షలు వెచ్చించి శ్రీనగం (రూ.49లక్షలు), అశోక్ నగర్ (రూ.17లక్షలు)లలో మురుగునీటి కాలువలు అభివృద్ధి చేయుటకు, శ్రీకృష్ణ కాలనీ (రూ.9.70లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిదులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌ను మూడు నెలలలోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలు మురళీ, ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్యలన్నీ తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి వారికి తెలియజేశారు. ఈ అభివృద్ధి పనుల పూజా కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషసాయి, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, 45వ వార్డు కార్పొరేటర్ మాణిక్యమ్మ, ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన ఇద్దరు రైతన్నల గుండెలు

**అప్పుల బాధతో ఈర్నపాడులో ఒకరు**

**పొగాకు అమ్ముడుపోక యర్రగుంట్లలో మరొకరు**



ఆత్మహత్య చేసుకున్న ఈర్నపాడు రైతు వెంకటసుబ్బయ్య ఫైల్ ఫోటో



గుండెపోటుతో మరణించిన పొగాకు రైతు రమణారెడ్డి ఫైల్ ఫోటో

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** బండిఆత్మ మండలంలో శుక్రవారం ఇద్దరు రైతన్నల గుండెలు ఆగిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో అప్పుల బాధతో కేత వెంకటసుబ్బయ్య పొలానికి కొట్టే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలుకెళితే మృ తుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల మేరకు గత మూ డు ఏళ్ల నుండి వెంకటసుబ్బయ్య తన రెండున్నర పొలం తో పాటు మరో 13 ఎకరాల పొలాన్ని కౌలుకి తీసుకొని వరి పంట సాగు చేసేవాడని పంటలు సరిగా పండగ దాదాపు 20 లక్షల వరకు అప్పులు అయినట్లు తెలిపారు. శుక్ర వారం అప్పుల బాధ తాళలేక ఇంట్లో ఉన్న గడ్డి మందులు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, హు టా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మరణించిన ట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు చరణ్ తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

**పండిన పొగాకు పంట అమ్ముడుపోక ఆగిన రైతు గుండె :** తాను పండించిన పంట అమ్ముడుపోక గుండెపోటుతో రైతు మృతిచెందిన సంఘటన యర్రగుంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు యర్రగుంట్ల గ్రామానికి చెందిన బొబ్బల రమణారెడ్డి(53) రైతు 13 ఎకరాల్లో పొగాకు పంటను సాగబడి చేశాడు. అయితే సాగుబడి చేసిన పొగాకు పంట చేతికొచ్చి చాలా కాలమైనప్పటికీ కొనుగోలుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో మానసిక వేదనకు గురై గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు.దాదాపు 180 క్వింటాళ్ల మేరకు పొగాకు దిగుబడి వచ్చింది ఒక్కొక్క ఎకరాకు సాగు చేసుకునేందుకు లక్షన్నర దాకా పెట్టుబడి పెట్టమని, 13 ఎకరాలకు 20 లక్షలు దాకా సాగుకు ఖర్చు చేశామని కుటుంబ సభ్యులు తెలిపారు. గత సంవత్సరం క్వింటాలు పొగాకు ధర 13 500 ఉండేదని ప్రస్తుత సంవత్సరం 9000 రూపాయల లోపే ఉందని రైతులు అంటున్నారు. పొగాకు కొనుగోలు కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమణారెడ్డి గుండె ఆగిపోయింది. గురువారం రాత్రి రమణారెడ్డి గుండె పోటుతో మృతి చెందారని తోటి రైతులు విచారమే వ్యక్తం చేస్తున్నారు. పొగాకు రైతు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.